# సంఘం చెక్కిన శిల్పం

జి. బాబూరావ్

ఆ రోజు ఆదివారం. పేకాటలో సుబ్బారావు, దేవదాసు, సుబ్బరాయుడు, రవివర్మ అవిరామంగా కృషిచేస్తూ, తిండి కూడ తినకుండా ఆటలో నిమగ్నమై వున్నారు. ఫుల్‌స్వింగ్‌లో ఉంది రూం బాయ్ శ్రీను మాత్రం వీళ్ళకు కావల్సిన కాఫీ, టిఫెన్, సిగరెట్స్ అన్నీ క్షణాల్లో రంభా, ఊర్వశిని కూడా తెచ్చిపడెయ్య గల ధీశాలి.

మరో గదిలో డైనింగ్ టెబుల్ మీద గాజు గ్లాసులు, బ్రాందీ, విస్కీ, త్రీఎక్స్ రమ్ బాటిల్స్ వారి వారి యిష్టాన్ని బట్టి చికెన్‌రోస్ట్, మటన్, తండూరీ, జీడి పప్పు వేసిన చికెన్ బిర్యానీ అన్నింటినీ సిద్ధం చేసి ఆట నుండి ఎప్పుడు లేస్తారా, ఎప్పుడు వడ్డించనా అని ఎదురు చూస్తున్నాడు శ్రీను.

రాత్రి పది గంటలు కావస్తుండగా ఆట ముగిసిందన్నట్టుగా 'శ్రీను' అని గట్టిగా పిలిచారు రవివర్మ. ఆ రోజు ఆటలో రవివర్మది పై చెయిగా ఉంది— ఎవరు గెలిచినా, ఎవరు ఓడిగనా నలుగురూ మంచి అండర్ స్టాండింగ్‌లో ఉంటారు. అన్నింటిని సమానంగా పంచుకుంటారు. అందరూ రసికశిఖామణులే.

— పన్నెండు గంటలు అవుతూండగా ఫుల్ తాగేసి, ఖాళీ సీసాలను గది మూలకు విసిరేశారు. శ్రీను పరుగెతికెళ్ళి వాటిని జాగ్రత్త చేస్తున్నాడు. డిన్నర్ పూర్తియింది. శ్రీనుకు టిప్పుగా వెదొందలు ముట్టాయి.

"ఒరేయ్ దే... వ... దాసూ! యీ రోజు ఎందుకో రంజు రంజుగా ఉందిరా.... అన్నీ ఉన్నాయ్ అల్లుని నోట్లో శని ఉన్నట్లు.... మధువు సేవించాం... యిక.... మిగిలింది మగువ.... అది కూడ పూర్తియితే.... ఈ రోజు పూర్తియినట్లే... తూలుతూ ముద్దముద్దగా మాట్లాడాడు సుబ్బరావు.

సుబ్బారావు మాటలకు వత్తాసు పలికారు మిగతా మిత్రత్రయం.

వీళ్ళు నలుగురు సమావేశమైన యిల్లు రవివర్మది. 'మిగతా ముగ్గురూ వేరు వేరు లొకాలిటిలలో ఉంటారు.

స్నేహితులంతా మగువ కోసం ఆలోచనలో పడ్డారు. ఒంట్లో మంచి జివ్వుమంటున్నాయి. త్రాగిన మత్తులో, నరాల జివ్వులో ప్రపంచం సరిగా కనిపించడంలేదు.

ఎదురింట పద్మ మీద రవివర్మకు మనసుంది ఎన్నాళ్ళగానో. పసిమి ఛాయలో వెన్నెల్లో మెరిసిపోయే పాల రాతి బొమ్మలా ఉంటుంది. నవ్వినప్పుడు సొట్టలు పడే బుగ్గలు, చెవల్లాట కళ్ళు, కొనదేరిన ముక్కు, విశాలమైన ఫాలభాగాం. చూపరులను మత్తిక్కించే వక్షోజాలు, వాటిపై విసిరేసిన రెండు జడలు, నుదట ఎర్రటి 'శిల్ప' బొట్టుట— రవివర్మ కోరికను తన మిత్రత్రయంతో కలిసి వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకో కూడదని తీర్మానించుకున్నారు.

పద్మ యింట్లో యిద్దరు తమ్ముళ్ళు, రిటైర్‌మెంట్‌కు ఎదురు చూస్తున్న ముసలి శ్రీరామనాథం మాత్రమే వుంటారు.

అర్థరాత్రి యింటి తలుపు తట్టిన శ్రీనుకు, తలుపు తీసిన రామనాథాన్ని ఒక్క దెబ్బతో స్పృహలేకుండా చేసి పద్మను అవరనీయకుండా నోరు మూసి, భుజాల మీదికి ఎత్తుకొని అయ్యగార్లముందు పెట్టెమంచం మీద పడేసి తలుపులు మూసి ద్వార పాలకునిలా కాపలాకు బయటకే వెళ్ళిపోయాడు.

పద్మ గింజుకుంది. అరవటానికి శక్తి లేకుండా నోట్లో గుడ్డలు కుక్కేశారు. ఆ నలుగురి మనసులో ఏ ఒక్క క్షణం పాదు తల్లిగాని, అక్కాచెల్లి, లేదా వదిన యిలాంటి మాటలకు అర్థాలు, స్ఫురించలేదు. అసలు అలాటి వారుకాని, అలాటి మాటలు యీ సువిశాల ప్రపంచంలో ఉన్నాయనే యింగిత జ్ఞానం లేదా జ్ఞాపకం ఆ క్షణానా ఎవరికీ గుర్తుకురాలేదు. ఆ నలుగురు పైశాచికంగా ఆమెను అనుభవించారు. పట్టె మంచపు పరుపు రక్తశిక్తమయింది. బాధకు శబ్దం బైటికి రానివ్వక నోట్లో గుడ్డలు కుక్కేసినా, ఆ చిన్న దాని మూగరోదన అరణ్య రోదనే అయింది.

మందు నిషా తగ్గింది. ఒంట్లోని నరాల జివ్వు తగ్గి పోయింది. తెల్లవారి మూడు గంటలవుతుండగా రవి వర్మను వదిలేసి మిగతా మిత్రత్రయం యిండ్లకు వెళ్ళి పోయారు మగువ అందించి క్రొత్త మత్తుతో.

రవివర్మకు నిషా తగ్గిపోయింది. యిల్లంతా నిశ్శబ్దంగా ఉంది. ఎవరో చనిపోతే సంతాపం ప్రకటించినట్టు భయాకరం నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ 'మూలుగు' వినిపించింది.

మంచంపై చెదిరిపోయి, నలిగిపోయిన పాలరాతి బొమ్మ పద్మ, విరిగి నలుగు గొట్ట బడిన శిలా ఖండంలా ఆ చేతనంగా అడ్డదిడ్డంగా పడివుంది. బెడ్ అంతా రక్త మయం పద్మ ఒంటిమీద బట్టలు అస్తవ్యస్థంగా పడి ఉన్నాయి.

పద్మను ఆస్థితిలో చూసిన రవివర్మను ఎవరో కొరడా పెట్టి కొట్టినట్లయింది. ఒక్క ఉదుటున లేచి పద్మ నోటిలోని గుడ్డను ఊడదీశాడు. తలను ఆప్యాయంగా ఒడిలో చేర్చుకున్నాడు. పద్మ దీనస్థితిని చూసి రవివర్మ మనస్సు పశ్చాత్తాపంతో, సిగ్గుతో కుంచించుకు పోయింది. రాత్రి తాముచేసిన రాక్షస కాండను తలుచుకొని క్షణ కోరికంతో ఒక అభాగ్యురాలి జీవితాన్ని మలినం చేసి నందుకు, కుమిలి కుమిలి ఏడ్చాడు.

పద్మ ఒంటిపై బట్టలు సర్దాడు. చల్లటి నీటితో ముఖం, ఒంటినంతా స్పాంజ్ బాత్ చేశాడు. చల్లటి నీరు తగలగానే పద్మ కళ్ళు తెరిచి చూసి భయంతో కేకవేయబోయింది. తనను ఏమి చెయ్యవద్దని రెండు చేతులెత్తి మ్రొక్కింది.

రవివర్మ కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి. ".....నన్ను క్షమించు పద్మా... రాత్రి జరిగిన సంఘటనతో నాలోని రాక్షసుడు సమూలంగా నాశనం అయిపోయారు. త్రాగిన మైకంలో... విచక్షణా జ్ఞానం లేకుండా నీ జీవితాన్ని సర్వనాశనం చేశాము. యిందుకు ప్రాయశ్చిత్తం చేసుకునే అవకాశం నా కివ్వు" అంటూ పద్మ రెండు చేతుల్ని పొదివి పట్టుకుని చిన్న పిల్లవాడిలా హృదయవిదారకంగా ఏడ్చాడు.

జరిగిన, జరుగుతన్న సంఘటనల్ని నెమరువేసుకుంటూ రవివర్మను ఏవిధంగా అర్థం చేసుకోవాలో తెలియక కొట్టు మిట్టాడుతోంది.

తన బ్రతుకును సర్వనాశనం చేసిన మగ జాతిని క్షణకాలం అసహ్యించుకుంది. చిన్న తమ్ముళ్ళు




గుర్తుకొచ్చి ఏడ్చింది. బ్రతుకు మీద ఆశ వదలుకుంది మలినమైన యీ శరీరంతో తల్లితండ్రీతావై పెంచిన వృద్ధ తండ్రికి తన ముఖం ఏమని చూపించను? ఎలా చూపించను?? తన అక్క చెడిపోయిందని తెలియని వయస్సులోనే తానే వాళ్ళకు దూరమవుతే, ఊహతెలిసే సరికి తమ అక్క చనిపోయిందని అర్థం చేసుకుని కాసేపు బాధపడతారు. పద్మ ఆలోచనలు పరిపరి విధాల పోతున్నాయి.

'పద్మా....!' పిలిచాడు రవివర్మ

నిస్తేజంగా చూసిన ఆచూపులో కాంతిలేదు కనకొలకుల్లో. రెండు కన్నీటి బిందువులు నిలిచి ఉన్నాయి.

"పద్మా.... నీవు యీ ప్రపంచాన్ని పూర్తిగా అర్థం చేసుకునే వయసుకాదు. అర్థం అయ్యేలోగా నీజీవితాన్నే కబళించింది యీ సమసమాజం. యీ సమాజపు కట్టుబాట్లు నీవు అర్థం చేసుకోలేవు. యీ సామాజంలో నీతి, నియమాలు ఉన్నాలేకున్నా, వేలెత్తి చూపిస్తుంది. ఆ సమాజమే నీ జీవితానికి మాయని మచ్చని వేసింది. యిలాంటి యీ సమాజంలో నీలాటి ఆడది ఒంటరిగా బ్రతుకలేదు. బ్రతికినా మాలాంటి మదపిచ్చిపట్టిన పిచ్చి మగ కుక్కలు నీలాంటి అమాయకురాలి జీవితాన్ని కుక్కలు చింపిన విస్తరిలా చించిపారేస్తుంటాయే కాని, త్యాగబుద్ధితో, పశ్చాత్తాప మనసుతో మాయని మచ్చను వేసిన నీలాటి అమాయకురాలికి జీవితంపై మమకారం కల్పించగల పుణ్యపురుషులు బహుకొద్ది మంది ఉంటారో ఉండరో యిదమిద్ధంగా చెప్పలేను కాని....." ఆగిపోయారు.

—

పద్మ ఆశ్చర్యంగా రవివర్మ చెప్పేదివింటూ అర్థంచేసుకోటానికి ప్రయత్నిస్తూంది.

"పద్మా.... ! నాపాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోనివ్వు...." కొద్దిసేపు యీయిల్లు విడిచి బయటకి వెళ్ళకు. యిప్పుడే వస్తాను. దయచేసి... ప్లీజ్... బయటకి మాత్రం వెళ్ళకు" అంటూ బజారుకు వెళ్ళాడు.

సమయం ఉదయం పది గంటలయ్యింది— రవి వర్మ చేతిలో ప్యాకెట్టు, పూలు పట్టుకొచ్చాడు.

ఆ గదిలో పద్మ శోకదేవతలా అలాగే ఉంది— ఎదురింట్లో గొడవగా ఉంది. చుట్టు ప్రక్కల వాళ్ళు వచ్చారు. ఎవరో పోలీసు రిపోర్ట్ యివ్వమని రామనాథం గారికి సలహా యిస్తున్నారు.

రవివర్మ కిటికలోనుంచి యిదంతా

గమనించాడు.

తనచేతిలోని ప్యాకెట్ పద్మ ఒటిలో పెట్టాడు.

"పద్మ.. నాపై నమ్మకంఉంచు. లోనికెళ్లి స్నానం చేసిరా... నీకోసం యీ క్రొత్త బట్టలు తెచ్చాను. కట్టుకో మనం ఒకచోటకి వెళ్ళాలి. అక్కడికి వెళ్ళింతర్వాత నీ జీవితం గురించి, నేచేస్తున్న పని గురించి ఆలోచించి ఒక నిర్ణయానికి రా" అంటూ పద్మను బలవంతంగా లేపి బాత్‌రూంలో వేడినీళ్ళు తోడి స్నానానికి ఏర్పాటు చేశాడు.

పద్మ మనసులో పేలవంగా నవ్వుకుంది— జీవం ఉన్న మనిషి చనిపోయిం తర్వాత శవానికి! స్నానం చేయించి క్రొత్త బట్టలు కట్టుతారు అలాగే ఉంది యితని తత్వం అనకుంది.

స్నానం చేసింది. రవివర్మ తెచ్చిన లైట్ బ్లూకలర్ గార్డన్ సిల్క్ చీర కట్టుకుంది. రెడీమెడ్ అదే కలర్ బ్లౌజు వేసుకుంది. తలనిండా పూలు పెట్టుకుంది.

రవివర్మ ఆటో తీసికొచ్చాడు. ఎవరూ చూడకుండా తాను అడ్డంగా ఉండి పద్మను ఆటో ఎక్కించాడు. ఆటో బిర్లామందిర్ వైపు దూసుకు పోయింది.

బిర్లామందిర్ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో పద్మ మెడలో మంగళ సూత్రం కట్టాడు. రవివర్మ చేస్తున్న యీపని నివారించబోయింది. నేను పతితను నన్ను వివాహం చేసుకునే అర్హత, యోగ్యత ఎవరికీ లేదని కన్నీళ్ళు పెట్టుకుంది.

పద్మ చుబుకాన్ని మునివేళ్ళతో పైకెత్తి ఆప్యాయంగా కన్నీరు తుడిచాడు. "నీవు ఏనాటికీ పతితవు కావు పద్మ. నిన్ను యీ స్థితికి తీసుకు వచ్చిన దానిలో నాకూ భాగం ఉంది. నీపై జాలితో నిన్ను పెళ్లిచేసుకోలేదు. నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. ఆరాధిస్తున్నాను. యీ దీనుడి ఆరాధనను తిరస్కరించి, ఛీత్కారం చేయకు" అన్నాడు.

రవివర్మ హృదయంలో ఏమూలో దాగిన పరిమళం గుభాళింపులో తనువు పులకరించింది. రవివర్మ గుండె పై తల ఆనించి తనలోని హృదయ భారాన్నంతా కన్నీటి రూపంలో తీర్చుకుంది. ●

# పెళ్ళివారమండీ!

## నిన్ను నేను పెళ్ళిచేసుకుంటున్నాను

1988లో హైదరాబాద్‌లో నేను కాలేజి చదువుతూ 'పార్ట్‌టైం' జాబ్ చేస్తున్నాను. రామరావ్ అండ కంపెనీలో అక్కడ టి.వి. పార్ట్సు తయారవుతాయి. చేరిన మొదటి రోజే ఆకట్టుకుంది ఒక అమ్మాయి. ఆ రోజే మా చూపులు కలిశాయి కాని అవే పెళ్లి చూపులు అవుతాయి అని అనుకోలేదు. ఆ రోజు నుండి ఇద్దరం బాగ పరిచయం చేసుకొని ప్రతిరోజు కబుర్లు చెప్పుకొనేవాళ్లం.

అలా 3 నెలలు జరిగిందో లేదు ఇంటివద్దకు రమ్మని ఊర్లోనే సెటిల్ కమ్మని కబురొచ్చింది. ఆమెకు ఎలా చెప్పాలో అర్థం కాలేదు కొద్దిసేపు. తర్వాత నేను ఊరికి వెళ్తున్నట్టు చెప్పాను. కాని చాల బాధపడుతున్నట్టు ఫీలింగ్స్ గమనించాను. అప్పటికి ఫ్రెండ్‌లాగనే ప్రవర్తించాం కనుక ఆమె లెటర్స్ రాస్తుండండీ, మా 'స్నేహాన్ని' మరవద్దు అని చెప్పింది. అంతే వూరువచ్చి ప్రతిరోజు ఉత్తరం రాసేవాణ్ణి, అలా జరుగుతుండగా అనుకోకుండా ఇంటికి పెళ్లివారు వచ్చినారు. ఇక నా బాధ చూడు వర్ణించలేను. వెంటనే "నిన్ను నేను పెళ్లిచేసుకోవాలను కుంటున్నాను" అని ఉత్తరం రాశాను. ఆమె కూడా అంగీకరించింది. లవ్ లెటర్స్ రోజు రెండు మూడు రాసుకునేవాళ్ళం. ఇంట్లో మా ప్రేమా గూర్చి తెలిసింది. ఇక గొడవలు మొదలు అయినాయి. అలా 18 నెలలు గడిపినాము.

మా యింట్లో 'ఆ' అమ్మాయి బ్రాహ్మణకులం మహాపాపం అని నన్ను చేసుకోకూడదని బాధపెట్టారు. అయినా మేము పట్టువిడువలేదు. 'ప్రేమ' అంటే ఏంటో నిరూపించాం. పెళ్లి 'మహానంది'లో చేసుకున్నాం. అంటే ప్రేమలో గెలిచాం. రెండు నెలలయ్యింది. మా సంసార జీవితం ప్రారంభించి సాఫీగా సాగుతుంది. కట్నం లేకుండా కులాంతర వివాహం చేసుకొని నాకున్న భావాల్ని నిలబెట్టుకొని ఫ్రెండ్స్ చేత 'శెభాష్' అనిపించుకొని దూర ఫ్రెండ్స్‌కు తెలియజెయ్యడానికి అవకాశం కల్పించిన మా అభిమాన పత్రిక 'మయూరి'కి మా ప్రేమాభివందనములు.

— టి. వంశీకృష్ణ, లక్ష్మి,
గడివేముల (పోస్టు),
కర్నూలు జిల్లా.
518508.


త్వరలో ప్రారంభం

అతడు + ఆమె = ప్రేమ
పెళ్లి = అతడి తలిదండ్రులు ×
ఆమె తల్లిదండ్రులు
అతి కష్టమ్మీద పెళ్లి = కష్టాలు
కన్నీళ్ళు.
ఆఖరికి సుఖాంతం.
ఇది సగటు తెలుగు నవల అయితే

యంగ్ డైనమిక్ రైటర్
కె. కిరణ్ కుమార్
అందిస్తున్న
మల్లెపూవు
అలాంటి నవల కాదు!